విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

చేనేతను మోసం చేసిన కేంద్రం : కట్టా

విశాలాంధ్ర-పెడన : లక్షలాది మందికి ఉపాధి చూపిస్తున్న అతి ప్రాచీనమైన చేనేత పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని, కేవలం 200 కోట్లు బడ్జెట్లో పెట్టి చేనేత పరిశ్రమను అవమానించిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కట్టా. హేమసుందర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. చేనేతపై జీఎస్టి పేరుతో వేలకోట్ల రూపాయలు వసూలు చేస్తూ ఎంగిలి మెతుకులు వేసినట్లుగా రూ.200 కోట్లు కేటాయించడంపై ప్రాచీన పరిశ్రమను ఆదరించే ప్రజలు చేనేత కార్మికులు చేనేతను అభిమానించే లక్షలాది మంది ఖండించవలసినదిగా కోరారు. బడ్జెట్‌కు ముందు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌ని ప్రధాని మోదీని చేనేత కార్మిక సంఘాల నాయకులు చేనేతకు జరుగుతున్న అన్యాయంపై వివరించి చేనేతకు రూ.పదివేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అయినా ప్రభుత్వం ఈ పరిశ్రమ పట్ల చిన్నచూపు చూస్తూ గతంలో లాగే రూ.200 కోట్లు కేటాయించి చేతులు దులుపుకుందని, దీన్ని రూ.5 వేల కోట్లకు సవరించాలని ప్రధాని నరేంద్ర మోదీని ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌ని కోరుతూ జిల్లా అధ్యక్షులు కోదాటి నారాయణరావు, జిల్లా కార్యదర్శి భూసం బాల సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు.

డీఆర్‌వోగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : సాధారణ బదిలీల్లో భాగంగా కృష్ణా జిల్లా డిఆర్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ ఈరోజు జిల్లా కలెక్టర్ రాజాబాబును, జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మకంగా కృష్ణాజిల్లాకు ఉన్న పేరు ప్రఖ్యాతల గురించి తనకు తెలుసని, విధి నిర్వహణలో ఎటువంటి ఒత్తిడిలకు లొంగకుండా కక్షిదారులకు సాధ్యమైనంత వరకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు.

నత్తనడకగా రిజిస్ట్రేషన్లు

విశాలాంధ్ర-కూచిపూడి : జగనన్న కాలనీలలోస్థలాలు మంజూరైన లబ్ధిదారులకు నివేశన స్థలాలు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసివ్వటానికి ప్రభుత్వం ముందుకు రావడంతో లబ్ధిదారుల్లో విపరీతమైన స్పందన పెరిగింది. ఇదే సమయంలో సర్వర్ మొరాయించడంతోవారందరూ గంటల తరబడి సచివాలయాల కార్యాలయాలలో పడికాపులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొవ్వ మండలంలోని 16 సచివాలయాలలో స్థలాలుమంజూరైన లబ్ధిదారులకుఈనెల 19వ తారీకు లోపుగా నూరు శాతం ఇళ్ల స్థలాలన్నీ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసిఇవ్వటానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే రాష్ట్రస్థాయిలో సచివాలయాల ఈ విధులు నిర్వహించడంతో సర్వరు పూర్తిస్థాయిలో స్లో అవుతోంది. దీనితో పడిగాపులుపడుతున్న మహిళా లబ్ధిదారులతో సచివాలయాలు సందడిగా మారాయి.మొవ్వమండలంలోని కూచిపూడిలో 200 నుంచి 250 లోపు లబ్ధిదారులకు ప్రారంభించిన రిజిస్ట్రేషన్ ఈ నాలుగు రోజుల్లో 40 నుంచి 50 వరకు పూర్తయినట్లు సమాచారం. దీనిలో భాగంగానే సోమవారం సాయంత్రం సర్వరుపెట్టిన ఇబ్బందులతో గ్రేడ్ 5 కార్యదర్శి కే ఆంజనేయులు, వీఆర్వో ఎం.ఖాసిం సంబంధిత వాలంటీర్ల పరిస్థితి వర్ణనాతీతం!. ప్రతిరోజు 10 నుంచి 15 మంది వరకు ఎంపిక చేసిన లబ్ధిదారులకు సమయం కేటాయించినా సర్వర్ దెబ్బతో సకాలంలో రిజిస్ట్రేషన్లు చేయలేకపోతున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి ప్రత్యామ్నాయ పరిస్థితి ఏర్పాటు చేయాలని లబ్ధిదారులు కోరుకుంటున్నారు.

కష్టాల కడలిలో చేనేత కార్మికులు

-చేనేత కార్మికులకు అందని ప్రభుత్వ ఆసరా

-నేతన్నపై ప్రభుత్వం చిన్నచూపు

-నెరవేరని షోరూమ్‌ల ఏర్పాటు

విశాలాంధ్ర-అవనిగడ్డ : నియోజకవర్గ వ్యాప్తంగా చేనేత కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతుంది. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో వ్యవసాయం తరువాత అతి పెద్ద పరిశ్రమగా చేనేత పరిశ్రమ ఉంది. ఈ పరిశ్రమపై నియోజకవర్గంలో ఎంతో మంది చేనేత కార్మికులు ఆధారపడి ఉన్నప్పటికి చేనేత సహకార సంఘాలతో పనిచేస్తున్న చేనేత కార్మికులకు ఎల్లవేలలా ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో చేనేత సహకార సంఘాలు సమైక్య (ఆప్కో) ఏర్పడింది. రైతులకు ఇస్తున్నట్లుగా చేనేత కార్మికులకు ఇవ్వడం లేదని, చేనేత సహకార సంఘాల్లో పనిచేస్తున్న చేనేత కార్మికులకు పని కల్పించడంతో ప్రభుత్వాలు సైతం శ్రద్ధ తీసుకోకపోవడంతో సహకార సంఘాల్లో ఉత్పత్తి అవుతున్న వస్త్రాలను ఆప్కో కొనుగోలు చేయడం లేదు. దీంతో సహకార సంఘాలు బయట మార్కెట్‌లో అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడటంతో చాలా మంది వృత్తిని విరమించుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆ సంఘాల నేతలు, కార్మికులు వాపోతున్నారు. ఉదాహరణకు 20-25 సంవత్సరాల క్రితం ఒక్క అవనిగడ్డ మండలంలోనే 250 నుండి 300 మగ్గాలపై చేనేత కార్మికులు ఆధారపడి నేత నేసి జీవనోపాధిని కొనసాగించేవారు. నేడు మండలంలో కేవలం నాలుగు నుండి ఐదుగురు మాత్రమే నేతపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. చేనేతపై జీవనం కొనసాగించాలంటే (ఇంటిళ్ళపాది) ఇంట్లో నలుగురు వ్యక్తులు ఉంటే నలుగురు రోజంతా కష్టపడినా జీవనం అరకొరగానే కొనసాగుతుందని వాపోతున్నారు. అవనిగడ్డలోనే వీరి పేరు మీదుగా ఒక కాలనీ (వీవర్స్) కూడా ఉండటం. ఆ కాలనీలో నేడు నేత నేసే వారు కరువవ్వడం. గతంలో నేతన్నలు పొడుగు, అచ్చు అతకడం, చిలపలు చుట్టడం వంటీ కార్యక్రమాలన్నీ నిర్వహించాలి అంటే ఇంటిళ్ళపాది చాకిరి చేసినా బ్రతుకు భారంగా మారడంతో చేనేత కార్మికులు నేడు చేనేత పనికి దూరం అవుతున్నారు. ప్రభుత్వం కొంత మంది చేనేత కార్మికులకు మాత్రమే సంవత్సరానికి 24 వేల రూపాయలు అందిస్తున్నప్పటికి పూర్తి స్థాయిలో చేనేత కార్మికులకు నేతన్న నేస్తం అందడం లేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో చేనేత వృత్తే కనుమరుగయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. చేనేత కార్మికులు నేసిన నేతను స్వయంగానే అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడటంతో నేత నేసుకోవడం, ఈ ఉత్పత్తులను వారే అమ్ముకోవడం భారంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి అందించాల్సిన పథకాలను, రాయితీలను పూర్తి స్థాయిలో అందిస్తే కానీ, నేతన్నలకు సహకారం అవుతుంది. అవనిగడ్డలో ఖాదీ బోర్డును ఏర్పాటు చేసేందుకు 25 సెంట్ల స్థలాన్ని 10 సంవత్సరాల క్రితమే కేటాయించినప్పటికి నేడు ఆ స్థలం కాస్తా చిట్టడివిని తలపించేలా మారింది. కుటుంబ సభ్యులంతా వారం రోజుల పాటు అహర్నిసలు శ్రమించిన జీవనోపాధిమాత్రం అరకొరగానే సాగుతుందని ప్రస్తుత పరిస్థితిలో జీవనం గడవకపోవడంతో చేనేతను అటకెక్కించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని వాపోతున్నారు. చేనేతను బ్రతికించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్న మాటలు మాత్రం ప్రకటనలకు మాత్రమే పరిమితం అయ్యాయి. ప్రకటనలకు పరిమితం కాకుండా ఆచరణలో పెట్టి చేనేత కార్మికుల కళ్ళల్లో వెలుగులు నింపాలని చేనేత కార్మికులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. నేత వస్త్రాలనే ధరించాలి, చేనేతనే ప్రతి ఒక్కరూ వినియోగించాలి అని ఏ ప్రభుత్వం మారినా సూచించడం తప్ప ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. నేడు చేనేత కార్మికులకు బ్రతుకు భారంగా మారింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులపై దృష్టి సారించి షోరూమ్‌లు ఏర్పాటు చేసి చేనేత వస్త్రాలను అమ్మకాలు భారీగా జరిగేలా చూడాల్సిన భాధ్యత మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉంది.

లలితా దేవి వర్ధంతి సందర్భంగా సన్మానాలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : లలితా దేవి 26వ వర్ధంతి భాస్కరపురం లోని మోదుమూడి రామారావు నివాసంలో సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేసిన పలువురు మహిళలను మోదుమూడి లలితాదేవినీ గుర్తు చేసుకుంటూ మహిళా సమాఖ్య నాయకురాలు కోదాటి సామ్రాజ్యం, బళ్ళ జ్ఞాన ప్రసూ నాంబ, నాగేశ్వరమ్మ, సలోమా, ఆదిలక్ష్మి, వెంకటలక్ష్మిలను సన్మానించారు.

స్పందనలో రీ ఎంట్రీలు లేకుండా చూడాలి

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : ప్రజల నుండి అందే స్పందన అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో పరిష్కరించి రీఎంట్రీలు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్వో చంద్రశేఖర రావు,ముడా విసి ఎం వెంకటేశ్వర్లు, మచిలీపట్నం ఆర్డిఓ ఎం వాణి లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రజల విజ్ఞప్తులను ఎంతో ఓపిగ్గా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యలను నిర్ణీత గడువు మీరకుండా సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగాజిల్లా యంత్రాంగం 159 అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పీడీ పి ఎస్ ఆర్ ప్రసాద్, డి.ఎస్.ఓ పార్వతి, ,డిపిఓ నాగేశ్వర నాయక్,, ఐ సి డి ఎస్ పి డి సువర్ణ, ఉద్యాన అధికారి జ్యోతి, డిఇఓ తహేరా సుల్తానా, డి సి ఓ ఫణి కుమార్, సిపిఓ గణేష్ కృష్ణ, మత్స్యశాఖ జేడీ చంద్రశేఖర్, సర్వే భూ రికార్డుల ఏడి వెంకటేశ్వరరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి : కాగిత

విశాలాంధ్ర-పెడన: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం జనసేన కూటమితోనే సాధ్యమని పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు పెడన మండలం నడుపూరు గ్రామంలో సోమవారం సర్పంచి దంపతులు చీరల అనూష కృష్ణంరాజు టిడిపిలో చేరారు. ఆమెతో పాటు మాజీ సర్పంచ్ రాజనాల గౌతమ్ మోహన్ రావు కొంకేపూడి పిఎసిఎస్ వైస్ ప్రెసిడెంట్ శివకృష్ణ కూడా పార్టీలో చేరారు. గౌతమ్ నివాసం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు వైకాపా పై నమ్మకం కోల్పోయారని విమర్శించారు. స్వచ్ఛందంగా అక్కడికి విచ్చేసినటువంటి కార్యకర్తలకు కృష్ణ ప్రసాద్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నలుగురితో పాటు 45 కుటుంబాల వారు 122 మంది పార్టీలో చేరినట్టుగా మండల ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు జడ్పిటిసి అర్జ వెంకట నగేష్ మండల పార్టీ అధ్యక్షుడు సెలపాటి వీరప్రసాద్ స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ముగ్గురు యువకుల మృతి

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడలోని బస్సుస్టాండు సమీపంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందారు. సేకరించిన వివరాల ప్రకారం బస్టాండ్ సెంటర్లో ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసి బస్సు వెనక నుండి ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో సోహెల్ (24), సాయి (23),హర్ష అనే ముగ్గురు యువకులు ఘటన స్థలంలోనే మరణించారు. మృతులు ముబారక్ సెంటర్, కాకర్ల విధికి చెందిన యువకులుగా పోలీసులు గుర్తించారు. మృతుల కుటుంబ సభ్యుల రోదనలతో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ప్రాంగణం మారు మోగుతుంది. వేగంగా వచ్చి ఆర్టీసీ బస్సు ఢీకొనడంతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు చెప్తున్నారు.

వెనిగండ్ల రాము ఆర్థిక సాయం

యాక్సిడెంటు సమాచరం తెలిసిన టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులు స్థానిక ఏరియా అసుపత్రితో మృతుల కుటుంబాలను పర్యామరించారు. అనంతరం ఒక్కోక్క మృతిడి కుటుంబానికి ఆర్థిక సాయం రూ.50వేలు చొప్పున 1లక్ష 50వేలు ఇచ్చారు.

నేర నియంత్రణకు కృషి : డీఎస్పీ

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్.: నేర నియంత్రణకు తన వంతు కృషి చేస్తానని సిసిఎస్ డిఎస్పి సుభాష్ అన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా కృష్ణా జిల్లాకు బదిలీపై వచ్చిన ఆయన సోమవారం కృష్ణా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2018 గ్రూప్ వన్ అధికారిగా ఎంపిక కాబడిన తాను మొదట పార్వతీపురం లో పోస్టింగ్ తీసుకుని, తర్వాత విజయవాడ చీఫ్ ఆఫీసు నందు విధులు నిర్వహిస్తూ బదిలీల్లో భాగంగా మచిలీపట్నం సిసిఎస్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందని, నేర నియంత్రణకు, నేరాలచేధనకు కృషి చేస్తానని తెలిపారు.

ఆసరా చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొడాలి నాని

విశాలాంధ్ర-గుడివాడ : నందివాడ మండలంలో నాలుగో విడత ఆసరాకు సంబదించిన రూ. 6 కోట్ల 78 లక్షల, 57వేల, 968 జంబో చెక్కును మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అందజేశారు. సోమవారం నందివాడ మండలంలో నిర్వహించిన నాలుగవ విడత ఆసరా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొడాలి నానితో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని 790 గ్రూపుల లోని 7853 మహిళలకు ఆరు కోట్ల 78 లక్షల, 57వేల, 968 రూపాయల నాలుగో విడత ఆసరా జంబో చెక్కును, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడారు. నేడు నాలుగో విడత ఆసరా పథకంలో భాగంగా 6వేల 5వందల కోట్ల రూపాయలు మహిలమ్మ తల్లుల ఖాతాలో సీఎం జగన్ ట్రాన్స్ ఫర్ చేశారన్నారు. 25వేల 570 కోట్ల అప్పు చెల్లిస్తానని అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాటను ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చిన వెనకడుగు వేయకుండా నిలబెట్టుకున్నారన్నారు. ప్రభుత్వ పాలనను ప్రజల ఇళ్ల వద్దకు చేరువ చేయడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయి విద్యా ,వైద్యాన్ని పేద కుటుంబాలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. ప్రజలందరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్‌ఆర్సిపి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, ఎంపిపి పేయ్యల ఆదాం, జడ్పిటిసి కందుల దుర్గాకుమారి, సర్పంచ్ రత్నకుమారి, వైస్ ఎంపిపి పూడి సుధాకర్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి, నాయకులు కొండపల్లి కుమార్‌రెడ్డి, కొండపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కందుల నాగరాజు, తోట నాగరాజు, కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, మహిళలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చీకటి చట్టాలతో ప్రజలను దోచుకుంటున్న సీఎం : రావి

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం: ప్రజలకు హాని కలిగించే విధంగా భూ హక్కుచట్టం వంటి చీకటి చట్టాల్ని తీసుకువస్తున్న ముఖ్యమంత్రికి చీకటి రోజులు రానున్నాయని గుడివాడ మాజీ శాసనసభ్యుడు రావి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మచిలీపట్నం జిల్లా కోర్టు వద్ద భూహక్కు చట్టానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులకు మద్దతు తెలియజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలకులు దోచుకోవడానికి దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో నూతన భూ హక్కు చట్టాన్ని తీసుకొచ్చారని, తెలుగుదేశం జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ చట్టాన్ని రద్దు చేస్తామని గుడివాడలో చంద్రబాబు రా కదలిరా బహిరంగ సభలో హామీ ఇచ్చారని అన్నారు. కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ నూతన భూ హక్కు చట్టం ప్రజలకు ముఖ్యంగా రైతులకు ఎంతో హానికరంగా ఉందన్నారు. మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు తుంగల హరిబాబు మాట్లాడుతూ నేటి నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలలో పాలకులు ఈ నూతన భూహక్కు చట్టంపై చర్చించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి కొట్టి రఘురాం, గుమస్తాల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి పివి ఫణి కుమార్, న్యాయవాదులు పుప్పాల ప్రసాద్, కూనపురెడ్డి శ్రీనివాసరావు, డి.పోతురాజు, జి.వి.ఎల్ నరసింహారావు, పరస మధుసూదన్ రావు, ఆకునూరి నాగేంద్ర రావు, తిరుమానిసత్యనారాయణ, సాయి ప్రసాద్, వేణు, మాదివాడ వెంకట నరసింహారావు, నారగాని మహేశ్వరరావు, ఎండి మస్తాన్, అజ్మతున్నీసా బేగం, తదితరులు పాల్గొన్నారు.

కళాకారులు సేవ కార్యక్రమాల్లో ముందుండాలి : యలవర్తి

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణ కళాకారుల సంఘం సేవా రంగంలో మరింత ముందుండి సేవా కార్యక్రమలు నిర్వహించాలని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక ఎన్‌జీవో హూమ్‌లో పట్టణ కళాకారులు సంఘం 3వ వార్షికోత్సవం సందర్భంగా జన్మదినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా కాళాకారుల సంఘం గౌవర అధ్యక్షుడు నెరుసు చింతయ్యను మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్‌బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ) డా॥ బందారు శ్యామ్, మాజీ ప్రిన్సిపల్ అంజనేయులు, మాజీ కౌన్సిలర్ గోకరకొండ బలరామ్, చిన్న, నెరుసు శేషగిరిరావు, సంఘ ఉపాధ్యక్షులు, పాము స్వామిదాస్ శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా యలవర్తి, పిన్నమనేనిలు మాట్లాడుతూ 20మంది వృద్ధకాళాకారులను ప్రతి నెలకు రూ1000పాయిలను గత 25నెలలుగా అందిస్తున్న చింతయ్య అభినందనీయుడన్నారు అయన మరీన్ని పుట్టినరోజులు జరుపుకోవలని అక్షాంశించారు. అనంతరం పులవురు కాళాకారులను సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతి సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొడాలి రాజా, కార్యదర్శి గాజులపల్లి కొండయ్య, కోశాధికారి ఎస్.కోటేశ్వరి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ రవి చంద్రకుమార్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణ పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజలకు కనీస వసతులు కల్పించడంలో ఎస్ఐ రవిచంద్ర కుమార్ సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉంగుటూరుకు బదిలీపై వెళున్న సందర్భంగా పోలీస్ స్టేషన్లో వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవిచంద్ర కుమార్ మాట్లాడుతూ ఎస్ఐగా 16 నెలలు పనిచేసినప్పటికీ అంకిత భావంతో విధులు నిర్వహించానని చెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దాతల సహకారంతో పోలీస్ స్టేషన్కు సరిహద్దుల 150 మీటర్ల కాంపౌండ్ నిర్మించడం జరిగిందని పోలీస్ స్టేషన్ ఆవరణలో పల్లపు ప్రాంతాన్ని మెరక చేయటం, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రేకుల షెడ్డు, సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయడం జరిగిందని స్టేషన్ ని అభివృద్ధి పరచడంతో జిల్లా ఎస్పీ జాషువా ప్రశంసించారని తెలిపారు. అనంతరం నూతనంగా వచ్చిన ఎస్ఐ శ్రీనివాస్ స్టేషన్లో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై 2 హనుమంతరావు, ఏఎస్ఐ సురేష్ కుమార్, పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటలక్ష్మి

విశాలాంధ్ర-కూచిపూడి : తహసీల్దార్‌గా సిహెచ్ వెంకటలక్ష్మి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్ గోపాల్ రావు నుంచి బాధ్యతలు తీసుకొన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో భాగంగా జరుగుతున్న బదిలీలలో ఈమె కాకినాడ రెవెన్యూ డివిజనల్ ఆఫీసులో పరిపాలన అధికారి(ఏవో)గా కొనసాగుతూ బదిలీపై కృష్ణా జిల్లాలోని మొవ్వ మండలానికి విచ్చేశారు. ఈమెను డిప్యూటీ తాసిల్దార్ గోపాలరావు, మండల ఆర్ ఐ ఈడే విజయలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ శామ్యూల్, సచివాలయ రెవెన్యూ అధికారులు, గ్రామ సహాయకులు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలతో అభినందించి స్వాగతించారు.

గుడ్లవల్లేరుకు ఏడిద శ్రీనివాస్

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: ఎన్నికల బదిలీలలో భాగంగా గుడ్లవల్లేరు మండల తహశీల్దార్ గా వచ్చిన ఏడిద శ్రీనివాస్ నూతనంగా సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఎన్నికల విధులలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా యిరగవరం మండలం నుండి బదిలీపై వచ్చిన ఏడిద శ్రీనివాస్ ఇన్చార్జ్ తహశీల్దార్ సిహెచ్ కనకదుర్గమ్మ నుండి తహశీల్దార్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాగతించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఎవరి బాధ్యతలను వారు సక్రమంగా నిర్వర్తిస్తూ టీమ్ స్పిరిట్ తో పనిచేద్దామని, అందుకు అందరి సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో డిటి కనకదుర్గమ్మ, ఆర్ఐ షకీలా బేగం, ఎస్ఐ రాజశేఖర్, జెఏ చిరంజీవి, మండల సర్వేయర్ రామకృష్ణ, గుడ్లవల్లేరు పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు, ఇఓపిఆర్డి దిలీప్, విఆర్వో లు ప్రకాష్, వెంకన్న, భాస్కర్, రవి, మల్లికార్జున, లక్ష్మయ్య, శ్రీరామ్మూర్తిలు స్వాగతించారు.

జగన్‌కు, కొడాలి నానికి ప్రజలు బైబై : వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నియోజకవర్గ ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో సోమవారం రూరల్ మండలం చౌటపల్లి గ్రామంలో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము ప్రతి ఇంటికి వెళ్ళి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అములు చేసే పథకాలు వివారించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు పూర్తిగా విసుగు చెందిఉన్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా జగన్‌ను, కొడాలి నానికి బైబై చెప్పాలని ఎదురు చూస్తున్నరన్నారు. జనసేన, టిడిపి కూటమిలో త్వరలోనే రాష్ట్రంలో మంచి పాలన అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి రూరల్ మండలాధ్యక్షుడు వాసే మురళి, జనసేన జిల్లా నాయకులు పాలంకి సారథి, నాయకులు అట్లూరి వెంకటరమణప్రసాద్, మేకలపూడి రామ్మోహనరావు, పి.సాయి, వేలగలేటి వెంకటేశ్వరరావు ,అట్లూరి వెంకటేశ్వరరావు, వర్రె నాగరాజు, నజ్జీర్, బందారు సాయి, కార్యకర్తలు, పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే యువత భవిత : యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : యువతకు ఉద్యోగాలు ఉపాధి కల్పించాలంటే టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడుకె సాధ్యం అని గన్నవరం టిడిపి ఇంచర్చి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు.ఆదివారం బసు స్టేడీ దగ్గర మాజీ సర్పంచి గూడపాటి తులసిమోహన్ స్థలంలో గన్నవరం యువగాళ్ళం సమావేశం జరిగింది.ఈ సమావేశంలో యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రానిదేశంలో నెంబర్ వంగా నిలబడితే ఈ ప్రభుత్వం యువత గంజాయి గా మార్చిందన్నారు.గన్నవరం నియోజకవర్గ యువత సత్తా చాటాలని అన్నారు.యువత ఉద్యోగ ఉపాధి లేక వలసబాట పడుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో. రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన బాబు, తెలుగు యువ త అధ్యక్షులు పరుచూరి నరేష్,యువత కో ఆర్డినేటర్ కంభంపాటి బాల నరేష్, యువత పాల్గొన్నారు.

పల్లెబాట ప్రారంభం

విశాలాంధ్ర-పెదపారుపూడి : ప్రజా సమస్యల పరిష్కా రమే లక్ష్యంగా 30 రోజులు పాటు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి నియోజకవర్గంలోని దాదాపు అన్ని గ్రామాలలో రోజుకు 18 గంటలపాటు ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా పల్లె బాట కార్యక్రమం సోమవారం నియోజకవర్గ కేంద్రమైన పామర్రు ఎన్టీఆర్ సర్కిల్లో ప్రారంభించారు. అంతకుముందు తనకు జన్మనిచ్చిన తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య దంపతులకు పాదాభివందనం చేసి వారి ఆశీస్సులతో దీవెనలతో ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావును స్మరించుకుంటూ, టీడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీని బలోపేతం చేయడానికి, విజయపథంలో నడపటానికి పల్లెబాట కార్యక్రమం చేపట్టినట్లు ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు లు తెలిపారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

పాలకుల నిర్లక్ష్యంతో అమలుకు నోచుకోని
అటవీ హక్కుల చట్టం

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు విమర్శ

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : వీరోచితమైన ఉద్యమాల నిర్వహణ ద్వారా సాధించుకున్న అటవీ హక్కుల చట్టాన్ని సక్రమంగా అమలు చేయడంలో పాలకులకు చిత్తశుద్ధి లేనందు వల్ల రాష్ట్రవ్యాప్తంగా అటవీ భూములపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాదిమంది గిరిజనులకు గిరిజనేతర పేదలకు పట్టాలు దరి చేరడం లేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ కోటేశ్వరరావు పాలకులను తీవ్రంగా విమర్శించారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి లో గిరిజనుల అనుభవంలో ఉన్న అటవీ భూములలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన భూ ఆక్రమణ ఉద్యమాల ద్వారా మరియు వివిఎస్ ఎస్ఎల్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు నాలుగు దశాబ్దాలు లక్షలాది నిరుపేద గిరిజనులు దళిత బడుగు బలహీన వర్గాల అనుభవంలో లక్షలాది ఎకరాల భూమి ఉన్నదని ఈ భూములపై ఆ పేదలకు హక్కులు కల్పించాలని నిర్వహించిన పోరాటంలో ఫలితంగా 2006,07 అటవీ హక్కుల చట్టాన్ని ప్రభుత్వాలు తెచ్చాయని ఆ చట్టాల సక్రమ అమలుకు పాలకులకు చిత్తశుద్ధి లేనందు వల్ల ఆ చట్టం వల్ల పేదలకు జరిగిన ప్రయోజనం శూన్యమని తీవ్రంగా విమర్శించారు ఎక్కడో ఒక్కొక్కచోట ఐదుగురికి పదిమందికి గిరిజనులకు పట్టాలు ఇచ్చినట్లు చూపిస్తూ వేలాదిమంది గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇటీవల ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం అన్నేరావుపేటలో కేవలం ఎనిమిది మంది గిరిజనులకు మాత్రమే పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు మైలవరం నియోజకవర్గం నియోజకవర్గాల్లో గత మూడు నాలుగు దశాబ్దాలుగా సుమారుగా 4.5 వేల మంది పేద సాగుదారులు ఉండగా ఎంతవరకు వారికి పట్టాలు ఇవ్వకపోవడం దారుణమని కోటేశ్వరరావు అన్నారు ఇప్పటికైనా పాలకులు చిత్తశుద్ధితో అటవీ భూములపై ఆధారపడి జీవిస్తున్న గిరిజన దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన పేదలందరికీ చట్టపరిధిలో పట్టాలు మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉప్పే నరసింహారావు గిరిజన సమాఖ్య నాయకులు బుక్యా దేశాయ్ రాపూరి తిరుపతమ్మ బాలాజీ గోపి వెంకటేశ్వరరావు కెసిఆర్ ఉమామహేశ్వరరావు ఇస్లావతు పీకి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానం అమలు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సీపీఎస్ రద్దు చేసి పాత ఫింఛన్ విధానాన్ని అమలు చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేస్తేనే తమను ఓట్లు అడిగేందుకు రావాలని బహుజన టీచర్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బహుజన టీచర్ల సంఘం(బిటిఏ) అధ్వర్యంలో ధర్నాచౌక్ వద్ద నిరసన కార్యాక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు బొల్లిపా మనోజ్ కుమార్, చిట్టేటి రమేష్ మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్ మాటలు నమ్మి ఓట్లు వేసి గెలిపించుకుంటే తమను నమ్మించి ద్రోహం చేశారని అగ్రహం వ్యక్తం చేశారు.తక్షణం సీపీస్, జీపీఎస్ లను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.గత జూన్ నుంచి నిలుపుదల చేసిన ఏపీ జి ఎల్ ఐ సర్వీసులు పునరుద్ధరణ చేసి పెండింగులో ఉన్న రూ.330 లోన్ అమౌంట్, గత 2 సంవత్సరాలుగా పెండింగులో ఉన్న రూ.4500 కోట్లు సరెండర్ లీవులు బకాయిలు, 11వ పీఆర్సీ, డీఏ బకాయిలు రూ.7382 కోట్లు, పెండింగులో ఉన్న రూ.1000 కోట్లకు పైగా పిఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్ పేమెంట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బోధనేతర పనుల నుండి మినహాయింపు నిచ్చి యాప్ ల భారం తగ్గించాలని కోరారు.ఈ ధర్నాలో బీటీఏ నాయకులు పర్రె వెంకట్రావు, పల్లం వేణుగోపాలరావు, కైతేపల్లి దాస్, నూతలపాటి రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ఆరాధ్యులు మరుపిళ్ళ చిట్టిని గౌరవించుకుందాం

- నగరాల కులస్తులే అభివృద్ధికి మూలం
- చిట్టి కాంస్య విగ్రహ విష్కరణకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు

పోతిన మహేష్ తీరు సబబా..? : మేయర్ రాయనా భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టి నగర్): విజయవాడ నగర అభివృద్ధికి మూలమైన ఆరాధ్యులు మరుపిళ్ళ చిట్టి ని గౌరవించుకుందామని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. 46వ డివిజన్ మార్కుపేట మేయర్ కార్యాలయం వద్ద సోమవారం ఏపీ నగరాల ఐక్యవేదిక కమిటీలోని ముఖ్యులతో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విజయవాడ నగర అభివృద్ధిలోనూ, కార్మిక వర్గానికి అండగా (1947 నుండి 83 వరకు శాసనసభ్యులుగా ఎంపికై, 6 పర్యాయాలుగా) నగర కులస్తులైన తమ్మిన పోతరాజు, కోరగంజి శేఖర్ బాబు, పోతిన చిన్న, గణపతిరావుల కృషి మరువలేనిదన్నారు. వీరిలో చిట్టి, భార్య భ్రమరాంబ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనటమే కాకుండా 25 ఎకరాల సొంత స్థలాన్ని పాల ప్రాజెక్టు నిర్మాణానికి ఉచితంగా ఇవ్వటం స్ఫూర్తిదాయకమని, శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు చిట్టి కాంస్య విగ్రహానికి ప్రపోజల్ చేయగా, మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్లో సభ్యులంతా ఆమోదం తెలిపారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నగరాల కులస్తులను గుర్తించి, ప్రోత్సహించటం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో నగరాల ఐక్యవేదిక ద్వారా 18 మంది సభ్యులతో చిట్టి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని ఆదివారం సాయంత్రం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని రాజకీయాలకతీతంగా నిర్వహించేందుకు నగరాలలో రాజకీయ నేతలను ఆహ్వానించగా జనసేన నాయకులు పోతిన వెంకట మహేష్ వ్యవహరించిన తీరు సబబుగా లేదన్నారు. హాస్యాస్పదంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మరుపిళ్ళ చిట్టి కాంస్య విగ్రహవిష్కరణ కార్యక్రమానికి సహకరించిన నియోజకవర్గ ప్రజలందరికీ, నగరాల సంఘ పెద్దలు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ నగరాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బాయన బాబ్జి, కమిటీ సభ్యులు రాజగిరి సోమేశ్వరరావు, మొదిలి మోహనరావు, మజ్జి శ్రీనివాసరావు, సీరం వెంకటరావు, పోతిన వాసు, రాయన నరేంద్ర తదితరులున్నారు.

రైల్వేలో సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ పార్లమెంట్ పరిధిలో విస్తరించి ఉన్న రైల్వే శాఖకు చెందిన దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న జటిలమైన పలు సమస్యల పరిష్కారం కొరకు వైసిపి రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని), రాష్ట్ర ప్రణాళికా సంఘం అధ్యక్షులు, విజయవాడ సెంట్రల్ శాసన సభ్యులు మల్లాది విష్ణు ఢిల్లీలో సోమవారం రైల్వే బోర్డు ఛైర్‌పర్సన్,ముఖ్య కార్యనిర్వహణాధికారి జయవర్మ సిన్హా ను కలసి సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించా లని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో రైల్వే అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించారు. గుణదలలో రైల్వే ఓవర్ బ్రిడ్జిని (ఎల్‌సి-నెంబర్.8) వందశాతం రైల్వే నిధులతో ప్రధానమంత్రి గతిశక్తి ప్రాజెక్టు కింద చేపట్టి పూర్తి చేయాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ. 12 కోట్ల నిధులతో ఆర్.ఓ.బి.కి అవసరమైన భూసేకరణ సైతం పూర్తిచేసినట్లు తెలిపారు. అలాగే మధురానగర్ పప్పుల మిల్లు వద్ద, రాజరాజేశ్వరి పేట, వాంబే కాలనీలలో గతి శక్తి ప్రాజెక్టు కింద చేపట్టాల్సి ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్.ఓ.బి.)ల నిర్మాణాలకు సంబంధించి రైల్వే శాఖ కోరిన అన్ని క్లియరెన్స్ సర్టిఫికెట్లు ఇప్పటికే అందజేసినట్లు తెలిపారు. అలాగే జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కుమారుడు వెంకటకృష్ణ ప్రసాద్ జగ్గయ్యపేట ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ప్యాసింజర్ రైలు సౌకర్యం వెంటనే ఏర్పాటు చేయాలని. మోటమర్రి, జగ్గయ్యపేట, మేళ్లచెరువు తదితర స్టేషన్స్, ప్లాట్ ఫాంలు నిర్మించడానికి టెండర్లు పిలిచి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, మోటమర్రి -విష్ణుపురం రైల్వే లైన్ డ బ్లింగ్ పనులు వెంటనే చేపట్టాలని కోరారు.అనంతరం ఛైర్ పర్సన్ జయవర్మ సిన్హా తాము ఇచ్చిన వాటికి సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించటానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని వైసిపి నాయకులు తెలిపారు.

సమర్థవంతంగా 'టీబీ ముక్త్ పంచాయత్'

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు చేపట్టిన టీబీ ముక్త్ పంచాయత్ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా టిబి ముక్త్ పంచాయత్‌లో గ్రామ స్థాయిలో అమలవుతున్న కార్యక్రమాలపై సోమవారం వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నుండి వర్చువల్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ పంచాయతీ స్థాయిలో క్షయ వ్యాధి నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2025 నాటికి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు పీఎం నరేంద్ర మోదీ టీబీ యుక్త్ పంచాయత్ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. దీనిలో భాగంగా గ్రామ స్థాయిలోని పంచాయతీ శాఖ అధికారులతో వైద్య ఆరోగ్య శాఖకు చెందిన అధికారులు సమన్వయం చేసుకుని క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో వైద్య ఆరోగ్య పంచాయతీ రాజ్ శాఖకు చెందిన అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి క్షయ వ్యాధి రోగులను గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటికే గుర్తించిన క్షయ వ్యాధి గ్రస్తులను బ్లాక్‌లుగా విభజించి తుది పరిశీలన అనంతరం జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన గ్రామ పంచాయితీలకు ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం రోజున అవార్డులను సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వర్చువల్ కాన్ఫరెన్స్‌లో చైర్‌పర్సన్ డీఎంహెచ్‌వో డా.సుహాసిని, జిల్లా క్షయ నివారణ అధికారి డా.ఉషారాణి, డీపీవో జయచంద్రగాంధీ, టీమ్ సభ్యులు, డా.మోహన్‌చంద్రశేఖర్, డా.రవీంద్రనాథ్, డా.విజయకృష్ణ పాల్గొన్నారు.

భారత్ స్కౌట్స్, గైడ్స్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

భారత్ స్కౌట్స్, గైడ్స్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సమావేశంలో నూతనంగా కార్యవర్గ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. సీనియర్ స్కౌట్ అండ్ గైడ్ టీచర్లు, కార్యవర్గ సభ్యులందరితో చర్చించి తగిన సూచనలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖాధికారి తాహెరా సుల్తానా మాట్లాడుతూ భారత్ స్కౌట్స్ మరియు గైడ్స్ ప్రాముఖ్యతను ప్రతి పాఠశాలలో తెలియజేసి ఎక్కువ మంది విద్యార్థులను చేర్చుకుని జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చి దిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీ-1 రాజేశ్వరి, ఏడీ-2, డీవైఈవో కేవీఎస్ కుమార్, సూపరింటెండెంట్లు రమణ, నాగరాజు, ఆఫీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, స్కౌట్ అండ్‌గైడ్స్ టీచర్లు హాజరయ్యారు. జిల్లా నూతన కార్యదర్శిగా పీ.మురళీని నియమించడం జరిగింది. ఉమ్మడి కృష్ణా జిల్లా సెక్రెటరీగా లలితా మోహన్, ఏఎస్‌ఓఎల్ భాస్కర్, ఏఎల్‌టీలు నాగేశ్వరరావు, ప్రసాద్, శర్మ పాల్గొన్నారు.

మరియమాతను గౌరవిస్తే దేవుని అనుగ్రహాలు

-6వ రోజుకు చేరుకున్న నవదిన ప్రార్థనలు

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : స్త్రీలందరిలో మరియమాత ధన్యురాలని, మహాసాధ్వీమణి అయిన ఆమెను గౌరవిస్తే దేవుని అనుగ్రహాలు లభిస్తాయని ఎమ్ఎస్ఎఫ్ఎస్ ప్రొవిన్షియల్ రెవ. ఫాదర్ బవిరి సురేష్ అన్నారు. గుణదల (లూర్దు) మాత 100 వసంతాల మహోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం సాయంత్రం జరిగిన 6వ రోజు నవదిన ప్రార్థనలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు సందేశమిస్తూ గుణదలమాత పుణ్యక్షేత్రం కతోలిక క్రైస్తవ పుణ్యక్షేత్రమైన ప్పటికీ ఇక్కడ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల మిళితమైన సంస్కృతి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. గుణదలమాత పుణ్యక్షేత్రాన్ని కేవలం ఒక క్రైస్తవులే కాకుండా అన్ని కులాలు, మతాలవారు సందర్శించి అనేక మేలులు పొందుతున్నారని తెలిపారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు స్వామి మాట్లాడుతూ గుణదలమాతను దర్శిస్తున్న భక్తులపై మరియ తల్లి దీవెనలు దండిగా మెండుగా లభిస్తున్నాయని తెలిపారు. అనంతరం లూర్దుమాత స్వరూపం వద్ద గురువులు "సమిష్టి దివ్యపూజబలి" సమర్పించారు. జోజినగర్, పెజ్జోనిపేట, గన్నవరం తదితర విచారణల నుండి వచ్చిన భక్తులు ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ మెరుగుమాల చిన్నప్ప, ఫాదర్ అనీల్, ఫాదర్ పి. విజయ్, సిస్టర్స్, యువతీ-యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వీరులపాడు తహశీల్దార్ గా కె.రాజకిషోర్

విశాలాంధ్ర-వీరులపాడు: వీరులపాడు తహశీల్దార్‌గా జుజ్జూరులో జల్లి ఏసోబు కమ్యూనిటీ హాలులో గల మండల తహశీల్దార్ కార్యాలయంలో కె.రాజ కిషోర్ సోమవారం విధులు చేపట్టారు. నందిగామ ఆర్డిఓ కార్యాలయం లో ఏ.ఓ గా విధులు నిర్వర్తిస్తూ ఎన్నికల సంఘం ఆదేశానుసారం రాబోవు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వీరులపాడు మండలానికి తహశీల్దార్ గా బదిలీ అయ్యారు.ఇప్పటివరకు విధులు నిర్వర్తించిన తహశీల్దార్ బి.ఆశయ్య కాకినాడ మండలం కిర్లంపూడి మండలానికి బదిలీ అయ్యారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో సోమవారం జరిగిన రోడ్డుప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం పాలయ్యారు. రెడ్డిగూడెం మండలం మద్దులపర్వ గ్రామానికి చెందిన చిన్ని శ్రీనివాసరావు తన స్వగ్రామానికి వెళ్లేందుకు స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద ఉండగా, చంద్రుపట్ల తండా గ్రామానికి చెందిన భూక్యా హోయ్ అనే యువకుడు ద్విచక్రవాహనంతో ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాల పాలైన శ్రీనివాసరావును ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విస్సన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

గురుకుల ప్రవేశానికి దరఖాస్తులు

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : రంగాపురం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ తవిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి ఐదవ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి ఫిబ్రవరి 23వ తేదీన వరకు ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. ప్రవేశ పరీక్ష మార్చి 10వ తేదీన జరుగుతుందన్నారు. అర్హత ఉన్న విద్యార్థినీలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

త్వరలో తీరనున్న పేట ప్రజల చిరకాల వాంఛ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : ఎంతోకాలంగా జగ్గయ్యపేట పట్టణ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న ప్యాసింజర్ రైలు చిరకాల వాంఛ ప్రభుత్వవిప్, శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను కృషితో త్వరలో తీరబోతుందని యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం నాడు విజయవాడ ఎంపీ కేశినేని నాని, అయోధ్య రామిరెడ్డి, మల్లాది విష్ణులతో కలిసి ఢిల్లీలో రైల్వే బోర్డు సీఈవో అండ్ చైర్మన్ జయవర్మ సిన్హాను కలసి ఈ బడ్జెట్ సమావేశాలలో మోటమర్రి, జగ్గయ్యపేట, మేళ్లచెరువు తదితర స్టేషన్స్, ప్లాట్ ఫామ్ నిర్మించడానికి టెండర్లు పిలిచి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని వినతిపత్రం అందజేశారు.

వైసీపీ పాలనలో బీసీలకు మొండిచేయి

విశాలాంధ్ర-ఎ కొండూరు : గత ఎన్నికలకు ముందు బీసీ గర్జన సభ ద్వారా బీసీలకు అమలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చాక ఆ హామీలను అమలు చేయకుండా బీసీలను దగాకు గురిచేసి వారికి మొండి చేయి చూపించిందని మండల బీసీ సంఘం నాయకులు బెజవాడ శంకర్ ఆరోపించారు. సోమవారం ఎ కొండూరు లోని మోహన్ గార్డెన్ లో బి.శంకర్ అధ్యక్షతన బీసీ దళ సభ జరిగింది వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీలను కులాల వారీగా విభజించి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆ కార్పొరేషన్లలో పైసా నిధులు లేకుండా చేశారని కార్పొరేషన్ చైర్మన్ లకు కనీసం ఆఫీసులు కూడా లేకుండా పోయాయని ఆరోపించారు. బీసీలను అన్ని విధాల ఆదుకున్న ఘనత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఆదరణ పథకం ద్వారా బీసీలకు వారికి కావలసిన పరికరాలను ఉచితంగా అందజేశారని అన్నారు. ఈ సందర్భంగా మండల బీసీ దళ అధ్యక్షుడిగా చల్లారి గణేష్ ను ప్రధాన కార్యదర్శిగా తరిగొప్పల హుస్సేన్ బాబును ఉపాధ్యక్షుడిగా వేములకొండ సాంబశివరావు సలహాదారులుగా బెజవాడ శంకర్ మోర్ల తిరుపతిరావు సభ్యులు సాదం నరసింహారావు తన్నీరు సీతారాములు కే వెంకటేశ్వరరావు బి రాజు సిహెచ్ కృష్ణ బి కొండ శ్రీనివాసరావు బి స్వామి పాల్గొన్నారు.

మెట్ట గుట్ట కళ్యాణ మండపానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-గంపలగూడెం : మెట్ట గుట్ట శ్రీ శేషాచల శ్రీనివాస్ స్వామి వారి దేవాలయంలో కళ్యాణ మండప నిర్మాణం నిమిత్తము సోమవారం హైదరాబాద్ వాస్తవ్యులు పొట్టి. జానకి రామయ్య వారి ధర్మపత్ని పొట్టి. అనసూర్య 50,000, హైదరాబాద్ వాస్తవ్యులు పొట్టి .వేణుగోపాలరావు (కృష్ణ) వీరి ధర్మపత్ని పొట్టి. కృష్ణ కుమారి రూ.50 వేలు పొట్టి పున్నయ్య ద్వారా ఈ విరాళము లక్ష రూపాయలు దేవాలయ చైర్మన్ జొన్నల. ప్రతాపరెడ్డి కి శేషాచల శ్రీనివాస్ స్వామి వారి దేవస్థానంలో అందజేసినారు.

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలంలోని పెండ్యాల గ్రామంలో "గడపగడపకు -మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ - ప్రజల సమస్యలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంక్షేమ పాలన సాగిస్తున్నారని.అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు గ్రామాల అభివృద్ధి కి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు.గతంలోఎన్నికల ముందు కనిపించే ప్రజాప్రతినిధులు ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో నిత్యం ప్రజల మధ్యే ఉంటున్నారని గుర్తు చేశారు.ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటిని సత్వరమే పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గడప గడపకు -మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న జగనన్న కు అండగా ఉండి, రానున్న ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించాల ని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కోరారు. జగనన్న విప్లవాత్మక పరిపాలన జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు వెలువెత్తుతున్నాయని కొనియాడారు. చంద్రబాబు అండ్ కో మాత్రం ప్రతి దాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని.. వాళ్లు చేస్తున్న సత్య ప్రచారాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని రెండు మూడు నెలల్లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు అండ్ కో పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చ రించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

కళాసేవకుడు జిలాని ఖాన్ మృతికి కళాకారుల సంతాపం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : కళాప్రియుడు, కళాసేవకుడు, కళా పోషకుడు, కళాబంధువు, స్నేహశీలి, కళాసేవా రత్న జిలాని ఖాన్ హఠాన్మరణం కళాకారులను, కళా సంస్థల ప్రతినిధుల హృదయాలను కలిచి వేసిందని గాయకుడు డేవిడ్ రాజు అన్నారు. జిలాని ఖాన్ ఆయన స్వగృహంలో హృద్రోగంతో మృతి చెందిన ఆయనకు కౌతా పూర్ణానందం సత్రం కళా సంస్థల 2వ గదిలో అంజలి ఘటిస్తూ నివాళులర్పించారు. కె డేవిడ్ రాజు, బివి వీరభద్రరావు, చింతకాయల చిట్టిబాబు, మారేపల్లి జోషి, పల్లెకొండ శ్రీనివాసరావు, పెనుమాల జ్ఞాన కిషోర్, ఒమ్మి రామశంకరరావు, మాంతి రమణారావు, ఆదిరాల జయప్రభ, ప్రిన్స్, ఎం రంగారావు, కె గిరివరప్రసాద్, సయ్యద్ యాకూబ్, అబ్రహం, బలగాని శ్రీనివాసరావు తరులు తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించి ఆయన కుటుంబానికి సంతాపాన్ని తెలిపారు.

ఉత్తమ హాస్య నాటికగా 'పక్కింటి మొగుడు'

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : సుమధుర కళా నికేతన్ నిర్వహించిన తెలుగు హాస్య నాటికల పోటీలలో పండు క్రియేషన్స్(కొప్పోలు)వారి పక్కింటి మొగుడు ఉత్తమ హాస్య నాటికగా ఎన్నికైనది. ముమ్మనేని సుబ్బారావు కళా పీఠం సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో గత నాలుగు రోజులుగా సుమధుర నిర్వహించిన హాస్య నాటిక పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా యువభేరి థియేటర్ ఆర్గనైజేషన్, (హైదరాబాదు)వారి బూడిద, తృతీయ ఉత్తమ ప్రదర్శనగా ది అమెచ్యూర్స్ డ్రమెటిక్ అసోసియేషన్(చిలకలూరిపేట) వారి ఏడున్నాడో..ఎక్కడున్నాడో బహుమతులు పొందాయి. హర్ష క్రియేషన్స్(విజయవాడ)ట్రీట్ మెంట్, మాతృశ్రీ కళా నికేతన్, (విశాఖపట్నం)చూపులు కలవని శుభవేళ నాటికలు ప్రోత్సాహక బహుమతులు పొందాయి. విజేతలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన సినీనటులు ఎస్ కె మిశ్రో, సుబ్బరాయశర్మ, కోట శంకరరావు, సుమధుర చైర్మన్ మండా చిరంజీవి దాస్, అధ్యక్షులు సామంతపూడి వెంకట నరసరాజు, ప్రధాన కార్యదర్శి పసుమర్తి విజయ భాస్కర శర్మ, కార్యనిర్వాహక కార్యదర్శి పి సూర్యనారాయణ మూర్తి, డాక్టర్ డి కైలాసరావు, బోడి ఆంజనేయ రాజు లు నగదు, జ్ఞాపికలతో సత్కరించారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : వీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలోని నూతన భవనంలో కమిషనర్ సోమవారం శానిటరీ ఇనస్పెక్టర్లుతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇనస్పెక్టర్లు వారి డివిజన్లో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు శానిటరీ ఇనస్పెక్టర్‌లే కీలకమన్నారు. నగర పరిశుభ్రతకు ఎలాంటి సహాయం, సౌకర్యాలు కావాలన్నా కల్పిస్తామని, అవసరమైతే సిల్ట్ తీయడానికి డివిజన్‌కు రెండు ట్రాక్టర్లు, పుష్ కార్టులు, కార్మికుల పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏడీజే శకుంతల పాల్గొన్నారు.

యూఎస్ ఆర్చరీ చాంప్ చెరుకూరి డాలి శివాని

విశాలాంధ్ర -విజయవాడ స్పోర్ట్స్: ఈ నెల 1 నుంచి 4వ తేదీ వరకు అమెరికాలోని ప్రపంచ స్థాయి మెగా ఇండోర్ ఆర్చరీ క్లబ్ రికర్వ్ ఉమెన్ విభాగంలో చెరుకూరి డాలి శివాని అగ్రస్థానంలో నిలిచింది. సౌత్ పాయింట్ ఆర్చరీ గ్రౌండ్లో జరుగుతున్న ఈ మెగా ఛాంపియన్షిప్ లో డాలి శివాని30ం30 యూరో షూట్లో 300 పాయింట్లకు గాను 290-279 పాయింట్లు సాధించడం ద్వారా 600 పాయింట్లకు గాను 579 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచిందని చెరుకూరి వోల్గా ఆర్చరీ అకాడమీ అధ్యక్షులు, చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ తెలియజేశారు. చెరుకూరి డాలీ శివానీతో పాటు చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీ చెందిన జి. వెంకట సాయి మణిదీప్ రెడ్డి యంగ్ అడల్ట్ రికర్వ్ ఆర్చరీ విభాగం 5 ర్యాంక్, పి.చరణ్ శ్రీకర్ యంగ్ అడల్ట్ కాంపౌండ్ ఆర్చరీ యూత్ విభాగం 21వ ర్యాంక్, బి. ప్రియవైష్ణవి యంగ్ అడల్ట్ కాంపౌండ్ ఆర్చరీ యూత్ మహిళా విభాగంలో 80వ ర్యాంక్, కొత్తపల్లి హర్షిక్ ఆర్చరీ క్లబ్ రికర్వ్ ఉమెన్ విభాగంలో 36వ ర్యాంక్ పొంది వెగాషూట్ 2024లో పాల్గొన్న ఆర్చర్ ల మధ్య అభినందనలు పొందారని తెలియజేశారు. వీరికి శిక్షకులుగా చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీ ఛీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ, కోచ్లు యమ్.సి. హెచ్. ఫణిభూషణరావు, టి. రవిచంద్ర గాను, చెరుకూరి కృష్ణకుమారి, కొత్తపల్లి అరుణ్ కుమారిలు మేనేజర్లుగా వ్యవరించారని చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీ అధ్యక్షులు ఛీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ తెలియజేశారు. పోటీలలో పాల్గొన్న ఆర్చర్లు, కోచ్లు ఫిబ్రవరి 5వ తేదీ నుండి యూఎస్ఏ.లోని క్యాలిఫోనియా రాష్ట్రంలో ఇండియో నగరంలోని రాబిన్ ఉడ్ ఆర్చరీ అకాడమీకి చెందిన ప్రపంచస్థాయి కాంపౌండ్ రికర్వ్ ఆర్చరీ కోచ్ నాటీ విడాట్ హెమీ వద్ద ఫిబ్రవరి 9వ తేదీ వరకు శిక్షణ పొందనున్నారని చెరుకూరి సత్యనారాయణ వివారించారు.

పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ కార్యాలయం
పెనుగంచిప్రోలు, ఎన్.టి.ఆర్.జిల్లా

టెండరు ప్రకటన తేదీ:05.02.2024

యన్.టి.ఆర్ జిల్లా,పెనుగంచిప్రోలు మండలం,పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ నందు ఈ దిగువ ఉదహరించిన పనులకు కాంట్రాక్ట్ పద్ధతి పై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు (**అనగా ది:01-04-2024 నుండి 31-03-2025 వరకు**) సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు **ది:15-02-2024 ఉదయం 11.00 గంటల వరకు** స్వీకరించబడును. అదే రోజు **మధ్యాహ్నం 3.00 గంటలకు** హాజరు కాబడిన టెండరుదార్ల సమక్షములో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని,వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు తెరవబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయపని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	పనిపేరు	వ్యక్తులసంఖ్య	టెండరు ధరావత్తుమొత్తం
1	స్వీపరు	30	రూ:1000/-
2	ఎలక్ట్రిషన్	2	రూ:1000/-
3	ట్రాక్టర్‌డ్రైవర్	6	రూ:1000/-
4	ట్యాంక్‌ఆపరేటర్	3	రూ:1000/
5	పైప్‌లైన్‌పిట్టర్	2	రూ:1000/-

గమనిక : గతములో పనిచేసినవారికి ప్రాదాన్యత ఇవ్వబడును.ట్రాక్టర్ డ్రైవర్లు టి & టి లైసెన్సు కలిగి యుండవలెను.గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.టెండర్లను స్వీకరించుట,నిరాకరించుటకు,ఏ కారణంచేతనైనను టెండరు రద్దు చేయుటకు పంచాయతీ సెక్రటరీ గారికి అదికారము కలదు.వ్యక్తిగత టెండర్లు మాత్రమే స్వీకరించబడును.ఏజెన్సీ ద్వారాస్వీకరించబడదు.

శ్రీ G శ్యాంకుమార్
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ,పెనుగంచిప్రోలు

శ్రీమతి వేల్పుల పద్మకుమారి
సర్పంచ్
గ్రామపంచాయతీ,పెనుగంచిప్రోలు

'పీఎంజె జ్యూయులరీ' ఆధ్వర్యంలో అతిపెద్ద 'హాఫ్ సారీ అండ్ వెడ్డింగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్

- మునుపెన్నడూ లేని వినూత్న ప్రదర్శన..,
- ఆవిష్కరణలో పాల్గొన్న జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ
- ఎగ్జిబిషన్‌లో పీఎంజె జ్యువెల్స్ అయోధ్య రామమందిరం గోల్డ్ మినియేచర్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: పీఎంజె జ్యువెల్సు ఆధ్వర్యంలో అతిపెద్ద హాఫ్ సారీ %ద% వెడ్డింగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్‌ను వివంత హెూటల్‌లో లో ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ ఆవిష్కరణకు జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ. "పిఎంజె జ్యువెల్స్‌చే ఈ అద్భుతమైన ప్రదర్శనలో భాగమైనందుకు నేను నిజంగా గౌరవంగా భావిస్తున్నానన్నారు. కళాత్మక ఆభరణాల రూపకల్పనలో మన దేశ, రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని నిలబెట్టే బ్రాండ్ గా పీఎంజె జ్యువెల్స్ నిలిచిందన్నారు. విజయవాడ నగరంలోని పీఎంజె జ్యువెల్స్ ఇలాంటి వినూత్నమైన సేకరణతో ప్రదర్శన చేపట్టడం విజయవాడ ప్రజలకు గొప్ప అవకాశమన్నారు. ఇలాంటి ఎగ్జిబిషన్ ను విజయవాడ వాసులు తప్పనిసరిగా సందర్శించవలసిన ప్రదేశం" అని తెలిపారు. ఈ ప్రదర్శన పట్ల పీఎంజె జ్యువెల్స్ ఏపీ ప్రతినిధి హైదర్ అలీ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. హాజరైన వారి నుండి లభిస్తున్న అద్భుతమైన స్పందన చూసి ఉప్పొంగిపోయామని అన్నారు. ప్రదర్శనలోని వైవిధ్యం, నాణ్యత వినియోగదారులకు అందించడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పీఎంజే జ్యువెల్స్ ఏపీ రాష్ట్ర అధినేత హైదర్ అలీ, విజయవాడ పీఎంజే జ్యువెల్స్ స్టోర్ హెడ్ మోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనవరిలో ఒక లక్ష మంది వినియోగదారులను చేర్చుకున్న హెచ్‌డీఎఫ్‌సీ స్కై

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): : ప్రముఖ పెట్టుబడుల సర్వీస్ ప్రొవైడర్ హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ ఫ్లాట్ ప్రైసింగ్ ఈక్విటీ బ్రోకింగ్ యాప్ జనవరి 2024లో ఒక లక్షకు పైగా వినియోగదారులని చేర్చుకుంటున్నట్లు ప్రకటించింది. సెప్టెంబర్ 2023లో ప్రారంభించబడిన ఫ్లాట్ ప్రైస్ బ్రోకింగ్ యాప్ ప్రస్తుతం దాని ప్లాట్‌ఫారమ్‌లో మొత్తం మూడు లక్షల మంది వినియోగదారులని కలిగి ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ స్కై అనేది ఈక్విటీ, ఎంఎఫ్, గ్లోబల్ ఇన్వెస్టింగ్, మరిన్ని వాటికి ఇది ఒక పెట్టుబడి అవసరాలకి ఒక స్టాప్ షాప్ ప్లాట్‌ఫాం. ఇది ఆర్థిక మార్కెట్లలో సజావుగా పాల్గొనడానికి, వారి ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి అన్ని అనుభవ స్థాయిల పెట్టుబడిదారులు, వ్యాపారులకు మద్దతు ఇవ్వడానికి రూపొందించబడింది.

క్యూఏఐతో మరెంగో ఆసియా హాస్పిటల్స్ భాగస్వామ్యం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అహ్మదాబాద్ మరెంగో సిమ్స్ హాస్పిటల్లో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ క్వాలిటీ అండ్ పేషెంట్ సేఫ్టీ ఇన్ స్ట్రోక్ కేర్ స్థాపించేందుకు మరెంగో ఆసియా హాస్పిటల్స్, ది క్వాలిటీ అండ్ అక్రిడిటేషన్ ఇన్స్టిట్యూట్ (క్యూఏఐ) చేతులు కలిపాయి. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలపరచడంపై దృష్టి కేంద్రీకరిస్తూ, స్ట్రోక్ సంరక్షణ చికిత్సను మెరుగుపరచడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. ఈ భాగస్వామ్యానికి ఎంఓయూను మరెంగో ఆసియా హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ గ్రూప్ సీఈఓ డాక్టర్ రాజీవ్ సింఘాల్, క్యూఏఐ సీఈవో డాక్టర్ బి కే రాణా ప్రారంభించారు.

మార్కెట్లకు ఇది సానుకూల బడ్జెట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మార్కెట్లకు ఇది సానుకూల బడ్జెట్ అని ఎన్‌ఎస్‌ఈ ఎండీ అండ్ సీఈవో ఆశిష్‌కుమార్ చౌహాన్ అన్నారు. మధ్యంతర బడ్జెట్ కు 10కి 10 రేటింగ్ ఇస్తాను. ఈ బడ్జెట్ వృద్ధి, సంక్షేమం, ఆర్థిక నియంత్రణపై దృష్టి పెడుతుంది. అదే సమయంలో విధానాలు, పన్నులపై కొనసాగింపును నిర్ధారిస్తుంది. కఠినమైన, మృదువైన మౌలిక సదుపాయాలపై అధిక వ్యయం చేయడం, తత్ఫలితంగా ఉద్యోగ కల్పనను సులభతరం చేయడం ద్వారా సామర్థ్యాన్ని పెంపొందించడంపై దృష్టి కేంద్రీకరించబడింది. ఈ బడ్జెట్ పేదలు, రైతులు, మహిళలు, యువతకు తగినంతగా ప్రాధాన్యతని అందిస్తుంది. మొత్తం ఆర్థిక వృద్ధికి మంచి సూచన, తద్వారా అనిశ్చిత ప్రపంచంలో మనల్ని మంచి స్థితిలో ఉంచుతుంది. 5.8 శాతం వద్ద, ఆర్థిక సంవత్సరం 2023-24 కోసం సవరించిన ద్రవ్య లోటు బడ్జెట్ అంచనా నుండి 10 బీపీఎస్ మెరుగుదల చూపింది. కాపెక్స్ ఖర్చు 16.9 శాతం పెరిగి రికార్డు స్థాయిలో రూ. 11.11 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది జిడిపిలో 3.4 శాతాన్ని సూచిస్తుంది. ఖర్చుల నాణ్యత కూడా మెరుగుపడింది, ఇప్పుడు మొత్తం వ్యయంలో 23.3 శాతం మూలధన వ్యయం వుంది. 30 సంవత్సరాలలో ఇది అత్యధికం. మొత్తంమీద, వృద్ధి, వివేకం, పారదర్శకతపై నిరంతర దృష్టితో మార్కెట్లకు ఇది సానుకూల బడ్జెట్' అని ఆశిష్‌కుమార్ చౌహాన్ పేర్కొన్నారు.

'డిఎన్ఎ ఆఫ్ సక్సెస్' పై ఎంవిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర విజయవాడ (ఎడ్యుకేషన్): నేటి పోటీ ప్రపంచం లొ ప్రతీ విద్యార్థి తమ ఆలోచన ల ను సరై న మార్గం లో వినియోగించు కోవాలి అని ప్రముఖ వక్త, వ్యాపార వేత్త, థంశా గ్రూప్ సీఈవో శ్రీనివాస్ వుడిగా పేర్కొన్నారు. థంశా సంస్థ కు సంబంధించిన సీఈవో శ్రీనివాస్ వుడిగా ఆధ్వర్యంలో డిఎన్ఎ ఆఫ్ సక్సెస్" పై ఎంవిఅర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లో అవగాహనా సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ ప్రతి విద్యార్థి ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం నుచి మంచి ఆలోచన ల తో లక్ష్యం ఏర్పరుచుకోని ఆ లక్ష్యాలను గట్టి నమ్మకం తో ఏవిదంగా సాదించాలో తెలియపరిచారు. వివిధ పరీక్షల లో విజయం సాదించటా నికి కావలిసిన మెలుకువలు ను తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ యు . ఏడుకొండలు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వి. విజయ కుమార్, ఏవో శివ రామకృష్ణ పాల్గొన్నారు.

ఎండు చేపల వ్యాపారస్తులతో ఆసిఫ్ ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): విజయవాడ కొత్తపేట లోని హనుమంతరావు చేపల మార్కెట్ లో వ్యాపారస్తులతో పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ ఆసిఫ్ ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధితో ముందుకు వెళ్తున్నారని అన్నారు. బడుగు బలహీన వర్గాల కు జగన్ పెద్ద పీట వేస్తున్నారని చెప్పారు. రాజకీయాల్లో ముస్లింలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. వ్యాపారస్తులకు తను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ మహాదేవ్ అప్పాజీ, ఎలకల చలపతిరావు, విశ్వనాథ రవి, డ్రై ఫిష్ మార్కెట్ అధ్యక్షులు సయ్యద్ గఫార్, ఉపాధ్యక్షులు షేక్ హనీఫ్, సెక్రటరీ పఠాన్ ఫిరోజ్ ఖాన్, ట్రెజరర్ సలీం, సభ్యులు అజీజ్, మొహిదీన్ ఉమర ఖాన్, రహీమ్ ఖాన్, ఎస్ కే నజీర్, మూస తదితరులు పాల్గొన్నారు.

మరుపిళ్ళ చిట్టి కి టిడిపి నేతల నివాళులు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): విజయవాడ చిట్టినగర్ లో చిట్టి కాంస్య విగ్రహ అవిష్కరణ సందర్భంగా తెలుగుదేశం-జనసెన నాయకులు కేశినేని శివనాథ్, బుద్ధ వెంకన్న, నాగుల్ మీరా, పోతిన వెంకట మహేష్ లు విగ్రహానికి పూలమాలసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బెవర జోగేశ్వరరావు, గుర్రంకొండ, నాగోతి రామారావు, లకే శ్రీను, పేరాబత్తుల రమణ, మద్దినేని చెంచయ్య, పిల్లా బంగారయ్య, గూడెల రాంబాబు, చొక్కార అప్పారావు, ఎ కె అక్బర్ ఖాన్, ఎస్ కె నాగుర్, ఎస్ కె భాజ్జి, ఎస్ కె సుబాని, నేర్శి రామారావు, చొకర లక్ష్మణరావు, బోగవల్లి వాసు, తమ్మిన హరీష్, పిళ సాయి, సగురుపిళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రేవులో ఇసుక తవ్వకాలపై ఉద్రిక్తత

ఇసుక తవ్వనివ్వబోమంటూ రైతుల అభ్యంతరాలు ఇరుపక్షాల వాగ్వాదం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం నడకుదురు రేవులో ఇసుక తవ్వకాల వివాదం సోమవారం ఉద్రిక్తతలకు దారితీసింది. పాగోలు లేఅవుట్కు మెరక పేరుతో రాత్రి వేళ ప్రొక్లెయిన్ తో తవ్వకాలు చేపట్టి బయటకు విక్రయిస్తున్నారంటూ రైతులు శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తవ్వకాలను అడ్డుకున్న సంగతి తెలిసిందే. తమ లేఅవుట్కు ఇసుక రవాణా నిలిచిపోవటంతో పాగోలు లబ్దిదారులు సోమవారం ఉదయం నడకుదురు రేవుకు వచ్చారు. ఆ గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాసరావు సైతం లబ్దిదారులకు మద్దతుగా అక్కడకు వచ్చారు. స్థానిక రైతాంగం, నాయకులతో తొలుత చర్చలు జరుపగా, రైతాంగానికి ఇబ్బంది కలిగించే తవ్వకాలను తాము ఒప్పుకోబోమని వారు తెగేసి చెప్పారు. మిట్టమధ్యాహ్నం అయినా లబ్దిదారులు రేవులోనే ఉండటంతో వారికి భోజనాలు అక్కడికే తీసుకువచ్చారు. మధ్యాహ్నం సమయంలో ఇసుక సరఫరా కోసం టిప్పర్ను పిలిపించటంతో తవ్వకాలను అడ్డుకునేందుకు రైతులు, స్థానిక నేతలు రేవులోకి వచ్చారు.

ఇరుపక్షాల నడుమా వాగ్వాదం

టిప్పర్ రావటంతో తవ్వకాలకు సిద్ధమవుతుండగా నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేపట్టడంపై రైతులు నిలదీశారు. లే అవుట్ పేరుచెప్పి ఇసుక బయటకు విక్రయిస్తున్నారనీ, ఉప్పునీటి చొరబాటును ఆపే దిబ్బలు తవ్వటం పంట పొలాలకు తీవ్ర నష్టమని తెలిపారు. తమ లేఅవుట్కు వచ్చే మెరకను అడ్డుకోవటం సరికాదని మహిళలు తెలిపారు. దీంతో ఇరుపక్షాల నడుమ వాగ్వాదం చోటుచేసుకుంది.

అధికారుల రంగప్రవేశం

సమాచారం అందుకున్న చల్లపల్లి ఇన్చార్జి ఎస్ఐ ప్రతాపరెడ్డి సంఘటనా ప్రదేశానికి వచ్చి ఇరుపక్షాలతో మాట్లాడారు. పరిస్థితిని ఉన్నతాధికారులకు, తహసీల్దార్కు తెలియచేయటంతో తహసీల్దార్బి.సుమతి అక్కడకు వచ్చారు. లే అవుట్కు ఇసుక తోలకంపై అభ్యంతరాలు తెలుసుకు న్నారు. సీఆర్ డ్ పరిధిగా కోర్టు సూచించిన కారణంగా ఎప్పటినుంచో తవ్వకాలు నిలుపుదల చేశారనీ, గతంలో క్వారీకి దరఖాస్తు చేసుకున్నప్పటికీ కోర్టు ఆదేశాల ప్రకారం డిపాజిట్ చేసిన సొమ్మును తిరిగి ఇచ్చేయటం జరిగిందని పురిటిగడ్డ మాజీ సర్పంచ్ పరుచూరి సురేష్బాబు తెలిపారు. సీఆర్ జడ్ పరిధిలో ఉన్నట్లు గతంలో రెవెన్యూ అధికారులు ఇచ్చిన ఆర్టీఐ సమాచారాన్ని ఫోన్లో న్యాయవాది కొర్రపాటి వీరసింహుడు తహసీల్దార్కు చూపించారు. లే అవుట్ కోసమని తవ్వకాలు చేపట్టి బయటకు విక్రయిస్తున్నారనీ, లే అవుట్ మెరక కోసం అనుమతి ఇస్తే ఇష్టానుసారం తవ్వుతారని రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తవ్వకాలు జరిపిన ప్రదేశాన్ని తహసీల్దార్కు చూపి ఉప్పునీటి చొరబాటు గురించి వివరించారు. ఇసుక కోసం ఉదయం నుంచీ ఇక్కడే ఉన్నామనీ, తమ లే అవుట్కు మెరక తోలేందుకు చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని లబ్దిదారులు తహసీల్దార్కు విజ్ఞప్తి చేశారు. దీంతో ఇరుపక్షాల్లో ముఖ్యలనూ మంగళవారం ఉదయం కార్యాలయానికి రావాలనీ, సీఆర్ జడ్ పరిధిని పేర్కొంటూ ఉన్న ఉత్తర్వులను గానీ, కోర్టు డాక్యుమెంట్లు గానీ తీసుకురావాలని తహసీల్దార్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాతంగి వేణు, రైతు ప్రముకులు నాదెళ్ల వెంకట నరసయ్య, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

11న బీఎన్ఐ ఏపీ లార్జెస్ట్ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ 2.0

- సదస్సులో ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ డా. కిరణ్ బేడీ ప్రసంగం
- నెట్వర్కింగ్ సదస్సు వివరాలను మీడియాకు వెల్లడించిన బీఎన్ఐ విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జై దేశాయ్, విశాల్ దేశాయ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈ నెల 11న నగరంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ లో బీఎన్ఐ ఏపీ లార్జెస్ట్ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ 2.0 నిర్వహిస్తున్నట్లు బీఎన్ఐ విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జై దేశాయ్, విశాల్ దేశాయ్ తెలిపారు. బీఎన్ఐ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. పరస్పర సహకారంతో వ్యాపారాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహణకు సంకల్పించామని అన్నారు. ఏ రంగంలోనైనా నెట్వర్కింగ్ కీలక భూమిక పోషిస్తుందని, వ్యాపార రంగంలోనూ నెట్వర్కింగ్ ను విస్తృతం చేయడం ద్వారా అద్భుత ఫలితాలను ఆవిష్కరించవచ్చని చెప్పారు. వివిధ రంగాలకు చెందిన వారిని ఒక్కచోటికి చేర్చి, వారి నడుమ సుహృద్భావ సంబంధాలను నెలకొల్పి, తద్వారా విస్తృత వ్యాపార అవకాశాలను సృష్టించేందుకు బీఎన్ఐ ఏపీ కాన్క్లేవ్ అద్భుతమైన వేదికగా నిలుస్తుందని అన్నారు. ఈ సదస్సుకు వాణిజ్యవేత్తలు, వైద్య నిపుణులు, ప్రతిష్టాత్మక సంస్థల్లోని ఉన్నత స్థాయి ఉద్యోగులు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు హాజరవుతారని ప్రకటించారు. బీఎన్ఐ సభ్యులతో సహా మొత్తం 1500 మంది ప్రతినిధులను సదస్సుకు ఆహ్వానించినట్లు వివరించారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఐ. పి. ఎస్ అధికారి డా. కిరణ్ బేడీ ప్రసంగం ఈ సదస్సుకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చెప్పారు. బీఎన్ఐ కాన్క్లేవ్ ఛైర్మన్ మద్దినేని శ్రీనివాస్, ట్రెజరర్ త్రినాథ్ సందూరి, కన్వీనర్ అచంట తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి 42వ డివిజన్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ భవానిపురంలోని పాత పోలీస్ స్టేషన్ సమీపంలో టీడీపీ సీనియర్ నాయకులు శివాజీ ముదిరాజ్ (క్రేన్ శివాజీ), ముదిగొండ శివ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టిడిపి 42 డివిజన్ కార్యాలయం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుదేశం విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి కేశినేని శివనాథ్ (చిన్ని), మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కే నాగుల్ మీరా, జనసేన పశ్చిమ నాయకులు బాడిత శంకర్ తదితరులు పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి ,స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యాలయం ప్రారంభోత్సవ సభలో కేశినేని చిన్ని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీలు విజయ ఢంకా మోగించడం తథ్యం అని అన్నారు. పార్టీ నుంచి వెళ్లిపోయిన వారికి డిపాజిట్లు కూడా దక్కవని పరోక్షంగా ఎంపీ కేసినేని నానిని విమర్శించారు. చంద్రబాబు సీఎం అయ్యేంతవరకు తెలుగుదేశం శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని చిన్ని పిలుపునిచ్చారు. తనకు పార్టీలో బుద్ద వెంకన్న, నాగుల్ మీరా ఎల్లవేళలా అండదండగా ఉంటున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మాట్లాడుతూ చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేంతవరకు విశ్రమించేదే లేదని అన్నారు. 42 డివిజన్లో బీసీలు, కాపులు, ముదిరాజులు కలిసి పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. 42 డివిజన్లో టిడిపి కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన శివాజీ ముదిరాజ్, ముదిగొండ శివలకు అండదండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పత్తి నాగేశ్వరరావు, స్థానిక నాయకులు పెద్ది సతీష్, పెద్ది శ్రీను, కాళిదాసు, సుబ్రమణ్యం, గజపతి, మొవ్వ విజయ తదితర నాయకులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ దేవస్థానం ప్రధాన అర్చకులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మర్రిబోయిన గోపి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు గ్రామంలో ఎంతో ప్రసిద్ధి చెందిన దేవాలయం అయిన పెను గం చిప్రోలు గ్రామంలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ప్రధాన అర్చకునిగా పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరిస్తున్నా ఎన్నో సంవత్సరముల నుండి తండ్రిగారైన మర్రిబోయిన రామదాసు కుమారులు మర్రబోయిన గోపి బాబు కి అమ్మవారి సేవ చేసుకునే అదృష్టం ప్రధానార్చకులుగా పదవీ బాధ్యతలు చేపట్టారు ఈ బాధ్యతలు తిరుపతమ్మ అమ్మవారి ఆలయ ఈవో మరియు డిప్యూటీ కలెక్టర్ హెూదా కలిగి ఉన్న కే రమేష్ నాయుడు చేతుల మీదగా నియమక పత్రాన్ని అందుకున్నారు వారికి తిరుపతమ్మ దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కే రమేష్ నాయుడు మాట్లాడుతూ అమ్మవారి సేవలు మంచిగా చేయాలని మంచి పేరు తెచ్చుకోవాలని మర్రిబోయిన గోపికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియపరిచినారు. ఈ సందర్భంగామర్రిబోయిన గోపి బాబు.మాట్లాడుతూ నాకు అప్పచెప్పిన బాధ్యతలు ఎటువంటి అవకతవకలో లేకుండా అమ్మవారి సేవకి నీ లమైపోతానని అన్నారు.నా వంతు బాధ్యతగా అమ్మవారి సేవలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది తిరుపతమ్మ దేవస్థానం ఏఈఓ ఉమాపతి తిరుపతమ్మ దేవస్థానం సూపరెంటెంట్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం సిబ్బంది తోటి అర్చకులు అభినందనలు తెలియజేసినారు.

బుర్రకథ పితామహులు పద్మశ్రీ నాజర్ జయంతి

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండలం పెనుగొలను ప్రాథమిక పాఠశాలలో సోమవారం షిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో బుర్రకథ పితామహుడు, పద్మశ్రీ షేక్. నాజర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలుగు నాట విశేష ప్రచారంలో ఉన్న భజన , బిచ్చగాళ్ళ పాటలు, కోలాటం, వీధి భాగవతుల గాన శైలి జక్కుల వరసలు పరిశీలించి ఒక నవీన మార్గం ఏర్పరిచి పాటలు, పద్యాలు, హాస్యం జోడించి బుర్రకథ తో నాజర్ ప్రజలను చైతన్యపరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యలగందుల. శ్రీనివాసరావు తెలిపారు.

షర్మిలపై వ్యక్తిగత విమర్శలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : సిద్ధం సభల ద్వారా తాను సిద్ధం అంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనికి సిద్ధం అనేది ప్రజలకు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ డిమాండ్ చేశారు. సోమవారం గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా అప్పులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని ముంచడానికి సిద్ధమా దేనికి సిద్ధం అన్ని నిలదీశారు.రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ కూడా సిద్ధమే అన్నారు.సామాజిక మాధ్యమాలలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలపై వ్యక్తిగత విమర్శలు చేసే వారిపై ఏం చర్యలు తీసుకున్నారు డిజిపి చెప్పాలన్నారు. మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ సాటి మహిళపై చెప్పుకోలేని రీతిలో సామాజిక మాధ్యమాల్లో విమర్శిస్తుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. గతంలో డిజిపి సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విమర్శలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పిన మాట మరిచారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలపై వ్యక్తిగత విమర్శలు చేసే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీన్ని అన్ని పార్టీలు ఖండించాలని,వ్యక్తిత్వ హననం ఆపాలన్నారు. కోరినరు.షర్మిల చేరిన వెంటనే ఏమి లేని పార్టీకి అధ్యక్షురాలు అని అంటూ గెలి చేసిన మంత్రూ లే,షర్మిల గురించి మాట్లాడనిదే పూట కూడా వారికి రాజకీయము గడవని పరిస్థితి ఉందన్నారు. వైకాపాకు రోజు రోజు ఆదరణ తగ్గుతుంది.వారు నుంచి వలసలు పెద్దఎత్తున జరుగుతుండటంతో తీవ్ర నిరాశ నిస్పృహలు ఆవరించి ఇటువంటి అరోణలు చేస్తున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు.కేంద్రంలో కాంగ్రెస్ అధికారంకి వచ్చి ప్రత్యేక హెూదా ఇవ్వటం ఖాయం అని తెలుగు ప్రజలకు భరోసా ఇస్తున్నాం అన్నారు.వైఎస్సార్‌కు వారసులు షర్మిల, కాంగ్రెస్‌మాత్రమే అన్నారు.అవాకులు చెవాకులు పేలిన వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోఉంటామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకుడు బషీర్ అహ్మద్,అల్లం రాజేష్, పాల్గొన్నారు.

జిల్లా ఆర్యవైశ్య సంఘం పొలిటికల్ చైర్మన్ గా జల్లూరి

విశాలాంధ్ర-చల్లపల్లి : కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం రాజకీయ విభాగం ఛైర్మన్ గా చల్లపల్లికి చెందిన జల్లూరి ప్రసాద్ నియమితులయ్యారు. జల్లూరి ప్రసాద్ గతంలోనూ పొలిటికల్ సెల్ చైర్మన్ పదవిని నిర్వహించారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. గత సేవలను గుర్తిస్తూ తనకు చైర్మన్ గా అవకాశం కల్పించిన జిల్లా ఆర్యవైశ్య సంఘ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

చల్లపల్లి తహసీల్దార్‌గా సుమతి

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి తహసీల్దార్గా బి.సుమతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఏలూరు జిల్లా పోలవరం నుంచీ బదిలీపై వచ్చారు. తహసీల్దార్ కు డీటీ కుమార్, ఆర్ఎ జీఎస్ఆర్.కృష్ణమోహన్లు స్వాగతం పలికి సత్కరించారు.

ప్రతి సమస్య పరిష్కారానికే స్పందన కార్యక్రమం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రతి సమస్య పరిష్కారానికి స్పందన కార్యక్రమం దోహదపడు తుందని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. ప్రతి వారం నిర్వహి స్తోన్న కార్యక్రమంలో భాగంగా స్థానిక నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం కమిషనర్, నగర మేయర్ భాగ్యలక్ష్మి స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలకు అధికారుల సమక్షంలో ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ, తిరిగి అదే సమస్య తలెత్తరాదని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన 13 ఫిర్యాదులను పరిశీలించి సత్వర పరిష్కారానికి ఆయా విభాగాల అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ప్రభాకరరావు, సిటీ ప్లానర్ ప్రసాద్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.రత్నావళి, డిప్యూటీ కమీషనర్ సృజన, యూసీడీ పీవో రోహిణి, ఎకౌంట్ ఆఫీసర్ నరసింహమూర్తి, ఏడీహెచ్ రామ్మోహన్, బయోలజిస్ట్ సూర్య నాయక్, ఆర్‌యఫ్‌ఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పారిశుధ్యాన్ని మెరుగుపర్చి దోమల తీవ్రతను అరికట్టాలి

నగరంలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చి దోమల తీవ్రతను అరికట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబందిత అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ సోమవారం పటమటలోని 13, 14 డివిజన్లలో పర్యటించి పారిశుద్ధ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరిశుద్ధ నిర్వహణ నిరంతరం జరుగుతుండాలని, కాలువల్లో సిల్ట్ నిరంతరం తీస్తూ ఉంటే దోమల భారి నుంచి బయటపడచ్చన్నారు. నిరంతరం కాలువల్లో పూడికలు తీసి అంటీలార్వా నిర్మూలన, తరచూ ఫాగింగ్ చేయటం వల్ల ప్రజలను దోమల బారి నుండి కాపాడాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్లు, డ్రెయిన్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటరీ ఇనస్పెక్టర్‌లను ఆదేశించారు.

ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన పి.రాంబాబు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండ ల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి.రాంబాబు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ మండలం లో శాంతి భద్రత ల విషయం లో రాజీ పడనని ఎవరైనా చట వ్యతిరేక చెర్యలకు పాల్పడితే తగ్గ చర్యలు తీసుకుంటానికి ఎనుకాడ బోనని తెలిపారు.

కంచికచర్ల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన వి.సుస్వాగతం

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల మండల తాసిల్దార్ గా వి సుస్వాగతం సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. రాజమండ్రి అర్బన్ తహసిల్దార్ గా పనిచేస్తున్న సుస్వాగతం ను ఎన్నికల బదిలీలలో భాగంగా కంచికచర్ల కు బదిలీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ తహసిల్దారు గా పనిచేసిన పి. శంకర్ బాబు ను విజయవాడ నార్త్ తహసిల్దారు గా బదిలీ అయ్యారు. ఎన్నికలు సమర్థవంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటానని కార్యాలయం లోని అన్ని విభాగాల సిబ్బంది, అధికారుల సహకారం తీసుకుంటానని తాహసిల్దార్ సుస్వాగతం తెలియజేశారు నూతన తాహసిల్దార్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సుస్వాగతం ను డిప్యూటీ తాహసిల్దార్ నాగుల్ మీరా, కార్యాలయ సిబ్బంది, ఆర్ ఐ లు, విఆర్వోలు మొక్కలను బహుకరించి, శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు.